రావులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ఆల

మూసాపేట, జూన్ 10: మా జీ రాజ్యసభ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డిని సోమ వారం హైదరాబాద్‌లో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. రావుల పుట్టిన రోజును పురస్కరించుకొని శాలువాతో సత్కరించి, పుష్పగు చ్ఛం అందించి, పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు.

రావులను సన్మానిస్తున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

పాఠశాల పనులు వేగవంతం చేయాలి

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

రాజేంద్రనగర్ పాఠశాలలోని పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, జూన్ 10 : అమ్మ ఆదర్శ పాఠశాలలుగా గుర్తించిన పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని మహబూబ్‌నగర్ ఎ మ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని గాంధీరోడ్ పాఠశాల, పాతతోటలోని ప్రభు త్వ పాఠశాల, కొనపాలమూరులోని ప్రైమరీ పాఠశాల, రాజేంద్రనగర్‌లోని ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాల, షాబ జార్ ఉన్నత పాఠశాలలను మున్సి పల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మున్సిప ల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డితో కలి సి ఎమ్మెల్యే పరిశీలించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధా న్య త ఇస్తున్నదని, అమ్మ ఆదర్శ పాఠశాలలుగా గుర్తించి అన్ని వస తులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్, అవసరమైన తరగతి గదులు నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. పనులను వేగ వంతం చేసి పాఠశాలల పునఃప్రారంభం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. కార్య క్రమంలో కౌన్సిలర్ ము స్తాక్, ఎంఇ బెంజి మన్, బస్వరాజు, ఏఈ హరికృష్ణ, ఏఐఐ వైష్ణవి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షు డు లక్ష్మణ్‌యా దవ్, హెచ్‌ఎంలు ఉన్నారు.

బీసీ కులగణన చేపట్టాలని వినతి

జడ్చర్ల టౌన్, జూన్ 10 : బీసీ కులగణన చేపట్టాలని డి మాండ్ చేస్తూ బీసీసేన ఆధ్వ ర్యంలో సోమవారం జడ్చర్ల తా సీల్దార్ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీసేన మండలా ధ్యక్షుడు నిరంజన్, ప్రధాన కా ర్యదర్శి నర్సింహులు మాట్లాడా రు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఆరునెలలు గడిస్తున్నా బీసీ కు లగణన చేపట్టడంలేదని మండిపడ్డారు. స్థాని క సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి నేటికి వాటి విషయంలో మాట్లాడటం లేదన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు వాయి దా వే స్తుండ డంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందన్నా రు. వెంటనే బీసీ కులగణన చేపట్టి స్థానిక సం స్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీసేన ఆధ్వ ర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామ ని హెచ్చరించారు. కార్యక్రమంలో గోపాల్, వెంకటేశ్, శివశంకర్, రాములు, సుధాకర్, జహంగీర్ పాల్గొన్నారు.


తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ నాయకులు

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Banderi Shiva Rama Krishna S/o Banderi Kashanna, age 24 years, Occ: Business, H.No.1-92, Mudireddy palli Village, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The residential House H.No.3-7 (Assessment No.265) admeasuring 95.6 Sq.Yrds., situated at Mudhireddypalli Village, Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Bata, **West:** Mot (Penta), **North:** Balappa House & Krishnaiah House, **South:** Bata.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

కొనసాగుతున్న సర్వే

జాజాపూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

నారాయణపేట రూరల్, జూన్ 10: మండలంలోని జాజాపూర్, అప్పక్‌పల్లి గ్రామాల్లో సోమవారం ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో బాలాజీలు ఇంటింటి కుళాయి సర్వేను నిర్వహించారు. ప్రతి ఇంటికీ కార్యదర్శులు తిరిగి కుళాయి సర్వేను పారదర్శకంగా చేపట్టాలని సూచించారు.

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు M. Hemalatha W/o M. Venkataiah, age 41 years, Occ: Business, R/o H.No.17-64, Munnuru Wada, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The residential open plot No.14 admeasuring 220.00 Sq.Yrds., out of 1786/A1/3/2, 1786/A1/4/2, 1790/A1/1/3, 1790/A1/2/3, 1790/A1/1/4, 1790/A1/2/4, 1786/A1/1/2, 1786/A1/2/2, 1790/A1/1/2, 1790/A1/2/2, 1790/A1/1/1, 1790/A1/2/1, situated at Srinivasa Colony ward No.07, Kosgi Village, and Mandal, Narayanpet Dist. which is bounded as under: **East:** Plot No.10, **West:** Plot No.15, **North:** 40 Ft. Road, **South:** Plot No.13.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Jathikarthi Srinivas S/o Ramalingam, age 34 years, Occ: Business, H.No.5-7, Damaganpur Village, Maddur Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The residential Open Plot admeasuring 155.55 Sq.Yrds., situated at Maddur Village & Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Seri and Sofi open place, **West:** G.P. Road, **North:** Seri and Gouse House, **South:** Seri and Narsimulu House.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

గ్రామ పంచాయతీ స్థలాన్ని కాపాడాలి

మరికల్, జూన్ 10 : మండలంలోని వెంక టాపూర్ గ్రామ పంచా యతీ స్థలంఅన్యాక్రాం తం కాకుండా కాపాడా లని గ్రామానికి చెందిన హన్మంత్‌రెడ్డి సోమ వారం కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు. గ్రామంలోని గ్రామకం ఠం భూమిని కబ్జా చే యాలని కొందరు చూ స్తున్నారని, అధికారు లు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన ఆయన వినతిలో పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME & DOB
I, CHAVVA YADAIAH, S/o. Chavva Narasimha, R/o. H.No. 6-45, Buddharam Village, Gopalpet Mandal, Wanaparthy Dist., Telangana. I am Changing My Name from CHAVA YADAGIRI, S/o. C.Narasimloo to CHAVVA YADAIAH, S/o. Chavva Narasimha.
My Date of Birth is 01-07-1971.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్‌అర్బన్, జూన్ 10 : ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ రవినాయక్ అధికా రులను ఆదేశించారు. మహబూబ్‌నగ ర్ సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ధరణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. రెవె న్యూ అదనపు కలెక్టర్ ప్రతిరోజూ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పెండింగ్ దరఖాస్తు ల పురోగతిపై సమీక్షిస్తారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మో హన్‌రావు, డీఆర్‌వో రవికుమార్, జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు, డీఆ ర్‌డీవో నర్సింహులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

● నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

ఫిర్యాదుదారుడితో సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, జూన్ 10 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధా న్యత క్రమంలో సత్వరమే పరిష్క రించాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారు లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావా ణిలో ప్రజల నుంచి ఆయన దర ఖాస్తులు స్వీకరించారు. ప్రజావా ణిలో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

పదోన్నతితో మరింత బాధ్యత

● నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, జూన్ 10 : పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుందని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. పేట పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కతలప్ప, ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న రెడ్యానాయక్ ఏఎస్సైలుగా పదోన్నతి పొం దారు. సోమవారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలువగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం ఎస్పీ వారికి వన్ స్టార్‌తో సత్కరించి మాట్లా డారు. విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలని, అప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్ర మంలో ఎస్‌బీ సీఐ రాంలాల్ పాల్గొన్నారు.

ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండొద్దు..

బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో 14 మంది ఫిర్యాదులు అందించారు. అందులో భూ పంచాయతీలకు సంబంధించి 8, కుటుంబ తగాదా లకు సంబంధించి 3, యాక్సిడెంట్ 1, చీటింగ్ కేసు 1, కుల పంచాయతీకి సంబంధించి 1 ఫిర్యాదులు ఉన్నాయి.

వన్ స్టార్ తొడుగుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

సర్టిఫికెట్లతో హాజరుకావాలి

నారాయణపేట రూరల్, జూన్ 10 : జి ల్లాలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఎల్పీ తెలుగు, హిందీ, పీఈటీలు ప్రమోషన్లు, బదిలీలకు ధ్రువపత్రాలతో హాజరుకావాల ని డీఈవో అబ్దుల్‌ఘని సోమవారం ప్రకట నలో పేర్కొన్నారు. మూడేండ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు 11వ తేదీన సర్టిఫికెట్ వెరి ఫికేషన్ కోసం జిల్లా కేంద్రంలోని కృష్ణగో కులం పాఠశాలలో హాజరు కావాలన్నారు.

పద్యనాటకం పోటీలకు ఎంపిక

జడ్చర్ల టౌన్, జూన్10: అభినయ ఆర్ట్స్ హనుమ అవార్డ్స్ ఆధ్వర్యంలో తిరుపతిలో జరుగనున్న 24వ జాతీయస్థాయి పద్యనా టకం పోటీలకు జడ్చర్లకు చెందిన నవజ్యో తి కళానిలయం ఎంపికైంది. జూలై 20వ తే దీ నుంచి 28వరకు తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో పద్యనాటక, సాంఘిక నాటక పోటీలు జరుగునున్నాయి. ఇందులో భా గంగా జడ్చర్ల నవజ్యోతి కళానిలయం చేత మైరావరణ పద్యనాటకం పోటీలకు ఎంపిక చేస్తూ నిర్వాహకులు బీఎన్ రెడ్డి ఉత్తర్వులు పంపించారు. జాతీయస్థాయి పోటీలకు జ డ్చర్ల నవజ్యోతికళా నిలయం ఎంపిక కావ డంపై పట్టణవాసులు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

రైలు కిందపడి యువకుడు మృతి

మహబూబ్‌నగర్, జూన్ 10 : రైలు కిం దపడి గుర్తుతెలియని యువకుడు మృతిచెం దినఘటన సోమవారం చోటుచేసుకున్నది. మహబూబ్‌నగర్ రైల్వే ఎస్సై సయ్యద్ అక్బ ర్‌పాషా కథనం ప్రకారం.. పట్టణంలోని పా లిటెక్నిక్ సమీపంలో ఉన్న రైల్వే గేట్ వద్ద గుర్తుతెలియని యువకుడు రైలు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తె లుసుకున్న ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొ ని మృతదేహాన్ని పరిశీలించారు. అనంత రం పోస్టుమార్టం కోసం ప్రభుత్వ జనరల్ దవాఖానకు తరలించామని తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మూసాపేట(అడ్డాకుల), జూన్ 10 : చి కిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడని అ డ్డాకుల ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఆ యన కథనం ప్రకారం.. అడ్డాకులకు చెంది న బొడ్డు శేఖర్(31) ప్రైవేటు ఉద్యోగం చే స్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతనికి ఇటీవల ఆర్థిక ఇబ్బందులు పెరగడంతో ఆ దివారం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పు రుగుల మందు తాగాడు. గమనించిన కు టుంబ సభ్యులు అతన్ని జిల్లా దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరూ పిల్లలు ఉన్నారు.

భార్యను కొట్టిన భర్తపై కేసు

మూసాపేట(అడ్డాకుల), జూన్ 10: అ డ్డాకుల మండలం కందూరుకు చెందిన చు క్క జ్యోతిని భర్త నాగరాజు కొట్టినందుకు అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీని వాసులు తెలిపారు. చుక్క జ్యోతి, నాగరా జు ఇద్దరూ కందూరు గ్రామానికి చెందిన వారేనని, భార్య కాపురానికి రావడంలేదని సోమవారం ఆమెను కొట్టాడని, దీంతో ఆ మె ఇచ్చిన ఫిర్యాదు చేశారని తెలిపారు.

యోగేంద్రజీకి నివాళి

జడ్చర్ల టౌన్, జూన్ 10 : సంస్కార భా రతి వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీ త యోగేంద్రజీ వర్ధంతి సందర్భంగా సోమ వారం జడ్చర్లలోని అనురాగిణి ఆశ్రమంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా యండమూరి వీ రేంద్రనాథ్ రచించిన మొదటి ర్యాంకు కో సం వందసూత్రాలు పుస్తకాలను విద్యార్థు లకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జైపా ల్‌రెడ్డి, రాధాకృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

కెనాల్ మరమ్మతులను వేగవంతం చేయాలి

● మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్/మాగనూరు/ ఊట్కూర్, జూన్ 10 : చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వా యర్ సంగంబండలో లెవెల్ లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనులను వేగవంతం చేసి వానకాలం సీజన్లో రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధి కారులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశించా రు. సోమవారం చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోని కుడి లెవెల్ కెనాల్ మర మ్మతు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం సీజన్ ప్రారం భమవుతున్న నేపథ్యంలో రిజర్వాయర్ కింద సాగునీటి కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, ఇబ్బందులు ఎ దుర్కోకుండా సాగునీరు అందించడమే లక్ష్యంగా పను లు పూర్తి చేయాలన్నారు. వారంలోగా నీళ్లు వదిలేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మాజీ జెడ్పీ టీసీ లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, అశోక్‌గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పంపిణీ..

నియోజకవర్గంలో బైట్ లర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా బైట్ లర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులందరికీ సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.

మెయిన్ కెనాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

క్రీడాకారులకు అభినందన..

ఈనెల 6,7 తేదీల్లో వరంగల్ జిల్లా హనుమకొం డలో నిర్వహించిన పదో రాష్ట్రస్థాయి సీనియర్స్, కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మక్తల్ క్రీడాకారులు పా ల్గొని ఏడు పథకాలు సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఊట్కూర్ మండల కేంద్రంలోని ఈశ్వర్‌మందిర్ కాలనీలో నివాసముంటున్న మిషన్ భగీరథ కార్మికుడు పుల్లెల శేఖర్(45) అనారోగ్యంతో మృతిచెందాడు. విష యం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సో మవారం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి భార్య, పిల్లలను పరామర్శిం చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యజ్ఞేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

భారత్ విశ్వగురువు కావడం ఖాయం

నారాయణపేట టౌన్, జూన్ 10 : ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ విశ్వగురువు కావడం ఖా యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగూరావు నామాజీ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని జవహ ర్‌లాల్ నెహ్రూ రికార్డును సమం చేస్తూ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణం చేయడం మాత్రమే కాకుం డా నాలుగు పర్యాయాలు గుజరాత్ సీఎంగా పనిచేయ డం ఎంతో గొప్ప విషయమన్నారు. పీఎంగా, సీఎంగా ఒక్క అవినీతి మరక లేకుండా పాలన అందించడం నరేంద్రమోదీకే సాధ్యమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజల తరఫున నిల దీస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎంపీ అరుణమ్మకు స్థాయికి తగిన పదవి దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్‌యాదవ్, జిల్లా కోశాధికారి సిద్ధివెంకట్రాము లు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీశ్యాంసుం దర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి సుజాత, పట్టణ అధ్యక్షుడు వెంకటయ్య, మండలాధ్యక్షుడు సాయిబన్న, దళితమో ర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ, యువమోర్చా నాయకుడు శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగూరావు నామాజీ

కొత్తపల్లిలో వైద్యశిబిరం

నవాబ్‌పేట, జూన్ 10 : మండలంలోని కొత్తప ల్లిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో క్షయవ్యా ధి నిర్ధారణ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరంలో 159 మంది వైద్య పరీక్ష లు నిర్వ హించారు. పూర్తిస్థాయి మెడికల్ రిపోర్టు లు వచ్చా క క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక కోర్సు ద్వారా వైద్య సేవలు అందజేస్తామని మండల వైద్యాధికారి నరే ష్‌చంద్ర తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈ వో రాములు, సిబ్బంది శ్రీనివాసులు, శరభలిం గం, బాలరాజు, రాజు, కృష్ణ, పుష్ప, కమలమ్మ, నూర్జ హన్, అంజమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నారాయణపేట రూరల్, జూన్ 10 : మండ లంలోని కోటకొండ, కొల్లంపల్లి, జాజాపూర్, బండగొండ, అప్పక్‌పల్లి, అంత్వార్, శాసన్ పల్లి, పేరపళ్ల, లక్ష్మీపూర్, తిర్మలాపూర్, అమ్మి రెడ్డిపల్లి, సింగారంతోపాటు తదితర గ్రామాల్లో సోమవారం బడిబాట కార్యక్రమం కొనసాగిం ది. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కనకప్ప, రవి కుమార్, సల్మాన్‌రాజ్, జనార్ధన్, ఉపాధ్యాయు లు మాధవి, భానుప్రకాశ్, లక్ష్మణ్, శోభారాణి, శిరీష పాల్గొన్నారు.

కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జూన్ 10: ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఉపాధ్యా యులు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టా రు. కౌకుంట్ల మండలంలోని పలుగ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ మూడు రోజులుగా ఉపాధ్యాయులు ఇంటిం టికీ కరపత్రాలు పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర, జూన్ 10: ప్రభుత్వ పాఠశాల ల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుం దని ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్నిగ్రా మాల్లో జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠ శాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయు లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మక్తల్ మండలంలో..

మక్తల్, జూన్ 10 : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ఎంఈవో వెంకటయ్య అన్నారు. సోమవారం మండలంలోని గుడిగండ్ల ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు నర్సింహులు, భవా నీ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు

భూత్పూర్‌లో పాఠ్యపుస్తకాల పంపిణీ

భూత్పూర్, జూన్ 10: ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను పంపి ణీ చేసినట్లు ఎంఈవో నాగయ్య తెలిపారు. సోమవారం ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే బాధ్య తను ఉపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రు లను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉన్న సౌకర్యాల గురించి వివరించాలని, వారి పిల్లలను బడికి పంపేలా చూడాలని సూచించారు. కా ర్యక్రమంలో క్లస్టర్ హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, సీఆర్పీలు ఇక్రం, తాగూర్, నాగేందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

జీరో కరెంటు బిల్లులేవీ..?

ఊట్కూర్, జూన్ 10 : ప్రజాపాలనలో గృహజ్యోతికి దరఖాస్తు చేసు కోగా, తమకు జీరో కరెంట్ బిల్లు అమలు కావడం లేదంటూ మండల వ్యాప్తంగా పలువురు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీరో బిల్లు అమలు చేయాలని సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజలు పెద్ద సంఖ్యలో దరఖాస్తులను అందజేశారు. ఈ విషయమై ఎంపీ డీవో ధనుంజయగౌడ్‌ను వివరణ కోరగా.. జీరో బిల్లు అమలు కాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కార్యాలయంలో వివరాలు అంద జేస్తే పరిశీలించి గృహ జ్యోతి పథకం ద్వారా జీరో బిల్లు అమలయ్యేలా కృషి చేస్తామన్నారు. సోమవారం ఒక్క రోజే వందకు పైగా ప్రజల నుంచి దరఖాస్తులు అందినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు.

ఆర్‌ఎన్‌ఆర్ క్వింటా @రూ.2,486

జడ్చర్ల, జూన్ 10 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం ధరలు సోమవారం క్వింటా రూ.2,486 ధర పలికింది. 303 క్వింటాళ్ల ఆర్‌ఎన్‌ఆర్ రకం ధాన్యం అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.2,486, కనిష్ఠం గా రూ.1,909, మధ్యస్తంగా రూ.2,219 ధర పలికింది. 30క్వింటాళ్ల హం సరకం ధాన్యం అమ్మకానికి రాగా, క్వింటా గరి ష్ఠంగా రూ.1,867, మొక్క జొన్న 207క్వింటాళ్లు రాగా, గరిష్ఠంగా రూ. 2,441 ధర పలికింది. 7క్విం టాళ్ల జొన్నలు రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.2,301, ఆముదాలు 17క్విం టాళ్లు రాగా, గరిష్ఠంగా రూ.5,679 ధర పలికింది.

కేజీబీవీ భవనాన్ని ప్రారంభించాలి

మరికల్, జూన్ 10 : మండలంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ పాఠశాల నూతన భవనాన్ని వెంటనే ప్రారంభించాలని బీజేపీ నాయ కులు రాజేశ్, నరేశ్ గౌడ్, వెంకటేశ్ డిమాండ్ చేశారు. సోమవారం మండ లంలోని పస్పులలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం మరికల్, ధన్వాడ మండలాల విద్యార్థులు ఒకే భవనంలో ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. పస్పు లలో నూతనంగా నిర్మించిన కేజీబీవీ భవనాన్ని ప్రారంభిస్తే విద్యార్థుల కష్టాలు తొలగుతాయన్నారు.

పంటల వివరాలు నమోదు చేయాలి

జడ్చర్ల, జూన్ 10 : వానకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మండ లంలో రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను విధిగా సేకరించాలని మండల వ్యవసాయశాఖ అధికారి గోపినాథ్ ఏఈవోలకు సూచించారు. సోమవారం జడ్చర్లలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఈవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగుచేసే పంటల వివరాలు, క్షేత్ర సందర్శన చేయాలన్నారు. రైతులకు ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాల్లో విత్తనా లు, ఎరువులు స్టాక్ వివరాలను ప్రదర్శించాలన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

జడ్చర్ల టౌన్, జూన్ 10 : మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో నిర్వ హించిన పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, కమిష నర్ రాజయ్య పరిశీలించారు. స్థానిక సత్యనారాయణస్వామి ఆలయం సమీపంలో మురుగు కాల్వలు, చెత్తచెదారాన్ని మున్సిపల్ కార్మికులతో తొలగింపజేశారు. వార్డులో నెలకొన్న సమస్యలను గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సతీశ్, ఏఈ భాస్కర్, నాగేశ్, బీఆర్‌ఎస్ నాయకుడు పర్వత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం అందజేత


చెక్కును అందజేస్తున్న జయశ్రీ, వెంకట్రాములు

నారాయణపేట, జూన్ 10 : పట్టణంలోని గురుకుల పాఠశాల సమీపం లో ఉన్న కాశీ విశ్వనాథ ఆలయంలో ధ్వజస్తంభ ఏర్పాటుకు నిడుగుర్తి పాఠ శాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రామకృష్ణ రూ.1,11,116 విరాళం అందజేశారు. సోమవారం ఆలయంలో ఆలయ ధర్మకర్త నారాయణరెడ్డి, మేస్త్రీ రాము, రాజులకు రామకృష్ణ తల్లిదండ్రులు జయశ్రీ, వెంకట్రాములు చేతులమీదుగా చెక్కును అందింపజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీతారాములు, నారాయణ, వినోద్, వారధి స్వచ్ఛంద సేవా సమితి సభ్యు లు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బురాన్‌సాబ్ ఉత్సవాలు

దేవరకద్ర, జూన్ 10: మండలంలోని జీన్గురాలలో బురాన్‌సాబ్ దర్గా ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏటా గ్రామంలో కుల మతాలకు అతీతంగా నిర్వహిస్తారని, అందులో భాగంగా సోమవారం గంధాన్ని భక్తులు అశ్వంపై గ్రామ సమీపంలోని బావి నుంచి ఊరేగింపుగా మంగళ వాయిద్యాలతో గుట్టపై ఉన్న దర్గాలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఫాతేహా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని దర్గాను వివిధ రకాల విద్యుత్ బల్బులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వివిధ గ్రామాలప్రజలు ప్రత్యేక ఫాతేహా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనం తరం భక్తులకు దర్గా ప్రాంగణంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

మాగనూర్, జూన్ 10 : మండలంలో ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు సోమవారం పంపిణీ చేసినట్లు ఏ టీఎం వనిత తెలిపారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రా థమికోన్నత పాఠశాల, కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాల వడ్వాట్‌లోని పాఠశాల ల్లోని 708మంది విద్యార్థులకు అవసరమై న దుస్తులను అందజేసినట్లు ఆమె వివరిం చారు. మండల వ్యాప్తంగా 3,186 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. కార్యక్రమం లో సీసీలు గంగాధర్, కుర్మయ్య, అమ్మ అదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వెంకటమ్మ, హెచ్‌ఎం స్వప్న, ఉపాధ్యాయులు దీప, విశాలాక్షి, శశిరేఖ పాల్గొన్నారు.